ఎంపీ అర్వింద్ రైతు ద్రోహి

- పసుపు బోర్డు ఎక్కడుందో చెప్పాలి?
- రేవంత్‌రెడ్డి మౌత్ స్పీకర్‌గా అర్వింద్
- మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఫైర్

ఖలీల్‌వాడి, ఏప్రిల్ 12: నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అబద్ధాలకు నిలువెత్తు నిదర్శనమని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి మండిపడ్డారు. అర్వింద్ రైతు ద్రోహి అని విమర్శించారు. తాను తీసుకొచ్చానని చెప్తున్న పసుపు బోర్డు ఎక్కడుందో చెప్పాలని శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. నేమ్ ప్లేట్ నిజామాబాద్‌లో, పసుపు బోర్డు ఆఫీస్ ఢిల్లీలో ఉన్నదని ఎద్దేవా చేశారు. పదవుల కోసం రంగులు మార్చే ఊసరవెల్లి అర్వింద్.. బీజేపీ జోకర్, పొలిటికల్ బ్రోకర్ అని నిప్పులు చెరిగారు. ఎంపీగా జిల్లా అభివృద్ధికి పైసా తేలేదని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో అర్వింద్ కుటుంబం ఎక్కడ ఉన్నదని ప్రశ్నించారు. ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పార్టీలో ఉండి డబ్బులు దండుకుంటూ సీమాంధ్రుల పంచన చేరి తెలంగాణ ద్రోహులుగా మిగిలిపోయిన చరిత్ర డీఎస్ కుటుంబానిదని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి మౌత్ స్పీకర్‌గా మారిన అర్వింద్ పదేపదే కేసీఆర్ ఫామ్‌హౌస్ గురించి మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ నాయకులు ఏనాడైనా పోరాడారా? అని ప్రశ్నించారు.

ఆ ఎంపీ ఎవరో విచారించాలి..

హెచ్‌సీయూ భూముల వ్యవహారంలో బీజేపీ ఎంపీ పాత్రపై విచారణ జరపాలని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పల్లకీ మోస్తున్న బీజేపీ ఎంపీలు ఒక్కరోజు కూడా తెలంగాణ కోసం ఢిల్లీలో గళమెత్తలేదని విమర్శించారు. రైతుబంధు ఇవ్వనందుకు, రుణమాఫీ పూర్తి చేయనందుకు, హైడ్రా పేరుతో ఇండ్లు కూల్చినప్పుడు, నీళ్లియ్యకుండా పంటలు ఎండబెట్టినప్పుడు, యూనివర్సిటీ అటవీ భూములను ధ్వంసం చేసినప్పుడు రాష్ట్ర బీజేపీ నేతలు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ప్రజాపాలన పేరుతో జరుగుతున్న ఆటవిక పాలనలో ఏ ఒక్క సమస్యపైనా నిలదీయలేదని, పైగా రేవంత్‌రెడ్డికి ఆప్తమిత్రుల్లా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ అస్తిత్వ పరిరక్షణకు, రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం నిరంతరం కట్టుబడి ఉన్న ఏకైక పార్టీ బీఆర్‌ఎస్ మాత్రమేనని స్పష్టంచేశారు.

14 వేల కోట్ల 'రైతుభరోసా' ఎగవేత

- వాటినే రుణమాఫీలో ఇచ్చినట్టు చూపుతున్నరు
- కౌలు రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన నాటి హామీ ఏమైందో చెప్పాలి
- వనజీవి రామయ్యకు చెట్లు నరికే రేవంత్‌రెడ్డి సంతాపం తెలపడమా?
- పంటనష్టానికి ఎకరాకు 25వేల చొప్పున పరిహారం ఇవ్వండి
- సిద్దిపేటలో మాజీ మంత్రి హరీశ్
- దెబ్బతిన్న పంటపొలాల పరిశీలన

సిద్దిపేట జిల్లా రాజగోపాల్‌పేటలో వడగండ్లకు పంట దెబ్బతిని కంట కన్నీరు పెడుతున్న మహిళా రైతును ఓదారుస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 12: రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ రూ.14 వేల రైతు భరోసా నిధులను రైతులకు ఎగ్గొట్టిందని, వాటినే రుణమాఫీ చేశామని బొంకుతున్నదని బీఆర్‌ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. వానకాలం రూ.9 వేల కోట్లు, ఈ యాసంగి రూ.5 వేల కోట్ల చొప్పున రైతుభరోసా నిధులను ఎగ్గొట్టిందని విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు, చిన్నకోడూర్ మండలాల్లోని వివిధ గ్రామాల్లో ఇటీవల కురిసిన అకాల వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలను శనివారం ఆయన పరిశీలించారు. బాధిత రైతులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ నాడు కేసీఆర్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ రైతుబంధు నగదు పడ్డాయని, కానీ ఈ ప్రభుత్వం సర్వే నంబర్లలో ఎక్కువ భూమి ఉన్నదన్న సాకుతో రైతుబంధు ఆపుతున్నారని మండిపడ్డారు. కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ కేసీఆర్ రైతుబంధు ఆపలేదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పంటనష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ.25 వేల ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని, ఉచితంగా విత్తనాలను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటలు నష్టపోయిన కౌలురైతులకూ వీటిని వర్తింపజేయాలని కోరారు. గత మూడు నెలలుగా బాధిత కుటుంబాలకు రైతుబీమా ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. వెంటనే వాటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పంటల బీమా చేస్తామని అసెంబ్లీలో చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం చేయకుండా రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని, ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇది మరో నిదర్శనమని పేర్కొన్నారు.

హంతకుడే సంతాపం తెలపడమా?

పద్మశ్రీ అవార్డు గ్రహీత, వనజీవి రామయ్య మృతికి హరీశ్‌రావు సంతాపం తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఆయన తన జీవితాన్ని పూర్తిగా అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. అలాంటి చెట్లు పెంచే రామయ్య మరణానికి, చెట్లను నరికే రేవంత్‌రెడ్డి సంతాపం చెప్పడమంటే హంతకుడే సంతాపం తెలిపినట్టు ఉన్నదని పేర్కొన్నారు. హార్టికల్చర్ యూనివర్సిటీలో 100 ఎకరాల్లో, హెచ్‌సీయూలో 150 ఎకరాల్లో చెట్లను నరికించాడని విమర్శించారు. రేవంత్‌రెడ్డి దుందుడుకు, తప్పుడు పనుల వల్ల అధికారులు బలయ్యే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.

రైతులను ఓదారుస్తూ..

వడగండ్ల ధాటికి నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన హరీశ్‌రావు.. బాధిత రైతులను ఓదారుస్తూ ముందుకు సాగారు. చిన్నకోడూరు మండలంలో కరీంనగర్ రోడ్డు ఇబ్రహీంనగర్ ఇడ్లి బండి వద్ద మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు రైతులతో కలిసి టిఫిన్ చేశారు. రైతులను, స్థానికులను ఆప్యాయంగా పలకరిస్తూ, వారితో ముచ్చటిస్తూ వారితో సరదాగా కొద్దిసేపు గడిపారు. కామన్ మ్యాన్‌గా, సింపుల్‌గా తమ పక్కనే కూర్చొని టిఫిన్ చేయడంతో రైతులు, స్థానికులు ఆనందం వ్యక్తంచేశారు.

మరో కౌలు రైతు ఆత్మహత్య

- దిగుబడి రాక.. అప్పులు తీర్చలేక..
- ఆదిలాబాద్ జిల్లాలో విషాదం

గోవింద్(ఫైల్)

గుడిహత్నూర్, ఏప్రిల్ 12 : దిగుబడి లేక.. సాగు కోసం చేసిన అప్పులు తీర్చే దారి లేక తీవ్ర మనస్తాపంతో ఓ కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాదకర ఘటన ఆదిలాబాద్ జిల్లాలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుడిహత్నూర్ మండలంలోని గురుజ గ్రామానికి చెందిన రైతు కుమ్ర గోవింద్ (32) రెండెకరాలు కౌలుకు తీసుకుని పత్తి, సోయా వేశాడు. సాగు కోసం రూ.2 లక్షల వరకు అప్పు చేశాడు. ఈ ఏడాది దిగుబడి రాకపోవడం, వారం రోజుల క్రితం ఎద్దు చనిపోవడంతో మనస్తాపానికి గురయ్యాడు. శుక్రవారం రాత్రి గ్రామ సమీపంలోని చేనులో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

సన్నాల రైతు నిలువు దోపిడీ

- రైస్ మిల్లర్లు చెప్పిందే వేదం.. వారు ధాన్యానికి రాసిందే ధర
- బోనస్ అటుంచి మద్దతు ధరే కరువు
- క్వింటాకు 2,100 మించని వైనం
- రైస్ మిల్లుల వైపు కన్నెత్తి చూడని ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రులు
- సమస్యలపై రైతులు రోడ్డెక్కితేనే అధికారుల హడావుడి
- అధికారుల పర్యవేక్షణ కరువు
- ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై అన్నదాతల మండిపాటు

మిర్యాలగూడలో శివారులోని మిల్లుల వద్ద ధాన్యం లోడ్ల బారులు

నల్లగొండ ప్రతినిధి, ఏప్రిల్ 12(నమస్తే తెలంగాణ)/వేములపల్లి: రైస్‌మిల్లర్లు చెప్పిందే వేదం.. వారు వేసిందే ధర.. అధికారులకు పట్టింపు లేదు.. జిల్లా మంత్రుల జాడ కరువు.. సర్కార్ బోనస్ దేవుడెరుగు, కనీస మద్దతు ధరే పడటం లేదు.. మొత్తంగా నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో సన్నరకం ధాన్యం కొనుగోళ్లలో రైస్‌మిల్లర్ల ఇష్టారాజ్యం నడుస్తున్నది. దీంతో నిత్యం రైతులు లక్షలాది రూపాయలు నిలువు దోపిడికీ గురువుతున్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ప్రాంతంలో ఉన్న రైస్‌మిల్లర్లు ప్రతి సీజన్‌లో సన్నరకం ధాన్యం కొనుగోలు చేస్తుంటారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాల రైతులంతా సన్నవడ్లను దాదాపు ఇక్కడే విక్రయించేందుకు తరలి వస్తుంటారు. గత 15 రోజులుగా యాసంగి సీజన్ సన్నాల కోతలు ఊపందుకోవడంతో నిత్యం మిల్లుల వద్దకు వందలాది ట్రాక్టర్లలో ధాన్యం తరలివస్తున్నది. ప్రారంభంలో కొద్దికొద్దిగా ధాన్యం వచ్చినప్పుడు క్వింటా సన్నాలకు రూ.2.300 నుంచి రూ.2.500 వరకు చెల్లించిన మిల్లర్లు తర్వాత సిండికేట్‌గా మారారు. 10 రోజులుగా కనీస మద్దతు ధర చెల్లించేందుకు కూడా ససేమిరా అంటున్నారు. నిత్యం వందలాది ట్రాక్టర్లలో రైతులు సన్నవడ్లను మార్కెట్లకు తెస్తుండటంతో మిల్లుల వద్ద రద్దీ ఏర్పడింది. దీంతోపాటు భారీ ధాన్యం లోడ్లను ఆసరాగా చేసుకుని మిల్లర్లు ధరను అమాంతం తగ్గించారు.

వందలాది రూపాయల ధర తగ్గింపు

చింట్ల రకానికి మిల్లర్లు రూ.2 వేల నుంచి రూ.2,150 వరకే పెడుతున్నారు. ఇవే రకం ధాన్యానికి ప్రారంభంలో రూ.2,450 వరకు చెల్లించగా నిరుడు రూ.2,800 వరకు చెల్లించారు. రాత్రంతా వడ్లలోడ్లపైనే నిద్రించి, మర్నాడు తెల్లవారుజాము నుంచి మిల్లుల వద్ద ధాన్యం విక్రయాల కోసం బారులు తీరుతున్నారు. ఇదే రైస్ మిల్లర్లకు అదునుగా మారింది. మిల్లర్లు సిండికేట్‌గా మారడంతో మరో మిల్లు వద్దకు వెళ్లినా రైతుకు నిరాశే ఎదురవుతున్నది. మహేంద్ర చింట్ల రకం సన్నాలను గరిష్ఠంగా రూ.2,150 ధరకు కొనుగోలు చేయగా, హెచ్‌ఎంటీ రకం ధాన్యాన్ని రూ.2 వేల వరకే చెల్లిస్తున్నారు. గత సీజన్‌లో చింట్ల రకాల కంటే హెచ్‌ఎంటీ రకాన్ని రూ.50 తేడాతో కొనుగోలు చేయగా ప్రస్తుతం రూ.200 నుంచి రూ.300 తగ్గించి కొనుగోలు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు.

మంత్రులకు పట్టింపేది?

నల్లగొండ జిల్లాలో ధాన్యం కొనుగోళ్లపై ప్రారంభంలో సమీక్షలు చేసిన జిల్లా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆ తర్వాత చేతులు దులుపుకొన్నారు. అది కూడా ఐకేపీ ద్వారా కొనుగోళ్లపైనే దృష్టిని కేంద్రీకరిస్తూ సమీక్షించారు. ఈ సీజన్‌లో 60శాతానికి పైగా సాగైన సన్న రకం వడ్ల కొనుగోళ్లను పట్టించుకోలేదు. సన్నాలకు రూ.500 బోనస్ ఇస్తున్నట్టు గొప్పలకు పోతున్న మంత్రులు.. మార్కెట్‌లో రైతులకు మద్దతు ధర లభిస్తున్నదా? లేదా? అన్న విషయాలను అసలు పట్టించుకోవడమే లేదు. సివిల్ సప్లయ్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న హుజూర్‌నగర్, ఆయన సతీమణి పద్మావతీ ప్రాతినిథ్యం వహిస్తున్న కోదాడ నియోజకవర్గాల నుంచి కూడా సన్నధాన్యం అంతా మిర్యాలగూడ రైస్ మిల్లులకే తరలివస్తుంది. అయినా వారు రైస్‌మిల్లర్ల దోపిడీని చూసీచూడనట్టు వ్యవహరిస్తుండటంపై ఆప్రాంతాల రైతులే భగ్గుమంటున్నారు.

రోడ్లెక్కితేనే అధికారుల్లో చలనం

రైస్‌మిల్లర్ల సిండికేట్ మాయజాలాన్ని నిరసిస్తూ రైతులు నిత్యం ఏదో ఒకచోట రోడ్డెక్కుతున్నారు. ఆ కొద్దిసేపే స్థానిక అధికారులు హడావుడి చేసి రైతులకు నచ్చజెప్పి అక్కడి నుంచి జారుకుంటున్నారు. దీనిపై జిల్లా యంత్రాంగం నుంచి పటిష్టమైన చర్యలు చేపడితే రైతులుకు లాభం జరిగేది. కేసీఆర్ సర్కార్ హయాంలో ఉన్న పకడ్బందీ చర్యలను ప్రస్తుతం అధికార యంత్రాంగం చేపట్టడంలేదని రైతులే విస్మయం వ్యక్తంచేస్తున్నారు.

కేసీఆర్ హయాంలో స్పెషల్ టాస్క్‌ఫోర్స్

గత కేసీఆర్ సర్కార్ హయాంలో రైతులకు అండగా ప్రతి మిల్లు వద్ద స్పెషల్ టాస్క్‌ఫోర్స్ బృందాలను మోహరించేవారు. రెవెన్యూ, పోలీసు, మార్కెటింగ్, సివిల్ సప్లయ్, వ్యవసాయ, తూనికలు, కొలత శాఖల నుంచి ఒక్కొక్కరి చొప్పున ఒక టాస్క్‌ఫోర్స్ టీమ్‌ను ఏర్పాటుచేసి రైతులకు మద్దతు ధర వచ్చేలా పకడ్బందీగా వ్యవహరించేవారు. కలెక్టర్, ఎస్పీలు సైతం నిత్యం క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లి రైతులకు మద్దతు ధర దక్కేలా హెచ్చరించేవారు. మంగళవారం నుంచి పలు మిల్లుల వద్ద రెవెన్యూ అధికారులను నియమించినట్లు మిర్యాలగూడ స్థానిక సబ్ కలెక్టర్ ప్రకటించి చేతులు దులుపుకొన్నారు. కానీ వాళ్లు క్షేత్రస్థాయిలో ఎక్కడా కనిపించిన దాఖలాలు లేవు. దాంతో మిల్లర్ల దోపిడీ నిరాటంకంగా కొనసాగుతున్నది.

రైస్‌మిల్లర్లు కూడబలుక్కున్నరు

యాసంగిలో 20 ఎకరాల సాగు చేశాను. ఎకరానికి రూ.40 వేల వరకు పెట్టుబడి పెట్టిన. ధాన్యం అమ్ముకుందామని వస్తే రూ.2 వేల ధరే పెడుతున్నరు. మద్దతు ధర కూడా దక్కలేదు. మంత్రులేమో బోనస్ ఇస్తున్నమని గొప్పలు చెప్పుకుంటున్నరు. మద్దతు ధరకు కూడా దిక్కులేదు. మిల్లర్లు చెప్పిందే వేదమైంది. ఏ మిల్లు వద్దకెళ్లినా అందరూ కూడబల్కుకుని ధర తగ్గిస్తుండ్రు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో మిల్లుల వద్ద ఆఫీసర్లను పెట్టి ధర వచ్చేలా చేసిండ్రు. ఇప్పుడు ఇటువైపు చూసేటోల్లే లేరు.

– మరిపెద్ద సైదులు, రైతు, గోదావరి గూడెం

మేం ధాన్యం దించుకోం!

మొదటిపేజీ తరువాయి...

కావొద్దని భావిస్తున్నారు. ఈ మేరకు యాసంగి ధాన్యాన్ని దించుకునేందుకు ససేమిరా అంటున్నారు. ఇందుకు సంబంధించి రెండు రోజుల్లో ప్రభుత్వానికి లేఖ ఇవ్వనున్నట్టు మిల్లర్లు తెలిపారు. ముఖ్యంగా రా రైస్ మిల్లర్లు ప్రభుత్వంపై మరింత ఆగ్రహంతో ఉన్నారు. యాసంగిలో రా రైస్ చేయడం సాధ్యంకాదని చెప్పినా వినిపించుకోవడం లేదని, తమ పీకలపై కత్తిపెట్టి మరీ ధాన్యం దించుకోవాలంటూ ఒత్తిడి చేస్తున్నారని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. యాసంగి ధాన్యంలో రైస్ అవుట్ టర్న్ రేషియో తేల్చాలనే తమ డిమాండ్‌ను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. ప్రభుత్వ మొండి వైఖరితో తమకు నష్టాలు తప్పవని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గి ధాన్యం దించుకుంటే నష్టపోయే ప్రమాదం ఉన్నదని, ఒకవేళ దించుకోకపోతే విజిలెన్స్ దాడుల పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని దిగులు చెందుతున్నారు. మహిళా సంఘాలతో రైస్ మిల్లులు ఏర్పాటు చేస్తామంటూ ప్రభుత్వం చేసిన ప్రకటనపై ఓ మిల్లర్ స్పందిస్తూ.. వారితోనే మిల్లింగ్ చేసుకోవాలని, అలాంటప్పుడు ధాన్యం దించుకోవాలని తమపై ఒత్తిడి ఎందుకు పెంచుతున్నారని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో సర్కారుతో తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నట్టుగా తెలిసింది. ఈ యాసంగి ధాన్యం మాత్రం దించుకునేదే లేదని తేల్చి చెప్పున్నట్టుగా తెలిసింది.

మీటింగ్ పెట్టనేలేదు.. ఒప్పందాలు జరగలేదు

సాధారణంగా ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ సీజన్‌లో అయినా మిల్లర్లతో సివిల్ సప్లై కార్పొరేషన్ సమావేశం నిర్వహించి చర్చిస్తుంది. ఆ తర్వాత జిల్లాల వారీగా మిల్లర్లతో ఒప్పందాలు చేసుకుంటుంది. కానీ ఇప్పటివరకు ఇవేవీ కాలేదని మిల్లర్లు తెలిపారు. రాష్ట్ర సంఘంతో సివిల్ సప్లై ఇప్పటివరకు సమావేశం నిర్వహించనేలేదని తెలిపారు. దీంతోపాటు జిల్లాల్లో మిల్లర్లతో ఒప్పందాలు జరగలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం ఎవరు దించుకుంటారో తెలియని పరిస్థితి నెలకొన్నది. నిరుడు కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైంది. మిల్లర్లతో ఒప్పందాలు ఆలస్యంకావడంతో ధాన్యం ఎక్కడ దించాలనే దానిపై స్పష్టత కరువైంది. ఈ ప్రభావం ధాన్యం కొనుగోళ్లపై పడింది.

జాప్యంపై అనుమానాలు

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ ధాన్యం కొనుగోలు మాత్రం నెమ్మదిగా నిర్వహించారు. కోటి టన్నుల ధాన్యం లక్ష్యంగా పెట్టుకున్న అధికారులు 50 లక్షల టన్నులతో సరిపెట్టారు. తద్వారా రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇప్పుడు కూడా ఇదే జరిగే పరిస్థితి కనిపిస్తున్నదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సీజన్‌లో 70 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ 50 లక్షల వరకే పరిమితం కావాలని అంతర్గతంగా నిర్ణయించినట్టు తెలిసింది. ఇందులో భాగంగానే కొనుగోళ్లలో ఆలస్యం కోసమే మిల్లర్లతో సమావేశాలు నిర్వహించకపోవడం, ఒప్పందాలు చేసుకోవడంలో జాప్యం చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

రాకేశ్‌రెడ్డిపై టీజీపీఎస్సీ పరువు నష్టం దావా

హైదరాబాద్, ఏప్రిల్ 12 (నమస్తే తెలంగాణ): గ్రూప్-1 ఫలితాలపై తప్పుడు ఆరోపణలు చేశారని బీఆర్‌ఎస్ నేత ఏనుగుల రాకేశ్‌రెడ్డిపై టీజీపీఎస్సీ పరువు నష్టం దావావేసింది. వారంరోజుల్లో సమాధానం ఇచ్చి క్షమాపణలు చెప్పాలని శనివారం నోటీసులు జారీచేసింది.

అన్యాయాన్ని ఎదిరించడం నేరమా?: రాకేశ్‌రెడ్డి

'అన్యాయాన్ని ఎదిరించడమే నేరమైతే ఆ నేరం మళ్లీమళ్లీ చేస్తా' అని బీఆర్‌ఎస్ నేత ఏనుగుల రాకేశ్‌రెడ్డి అన్నారు. జైలులో బంధించిన క్రమంలో జైలు గోడలపై 'నా రాజు తరతరాల బూజు' అని ధిక్కార స్వరాన్ని వినిపించిన కవి దాశరథి పుట్టిన ఓరుగల్లు నేలపై పుట్టిన బిడ్డను.. ఇలాంటి కేసులకు భయపడేదిలేదని శనివారం ఒక ప్రకటనలో తేల్చి చెప్పారు. గ్రూప్-1 పరీక్షలో జరిగిన అవకతవకలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే.. తనపై పరువునష్టం దావా వేయడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి గతంలో టీఎస్‌పీఎస్సీపై విమర్శలు చేసినా.. గత ప్రభుత్వం ఇలాంటి నోటీసులివ్వలేదనే విషయాన్ని గుర్తుచేశారు.

ప్రశ్నిస్తే పరువు నష్టం దావా వేస్తారా?: హరీశ్

గ్రూప్-1 అభ్యర్థుల తరుపున అన్యాయాన్ని ప్రశ్నిస్తే పరువునష్టం దావా వేస్తారా?.. ప్రజాప్రభుత్వం అంటూ క్రిమినల్ కేసులు వేస్తామని బెదిరిస్తారా? అని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆరోపణలు వస్తే వాస్తవాలు బయట పెట్టాల్సిందిపోయి.. నిరంకుశంగా వ్యవహరించడం దుర్మార్గమని శనివారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. ప్రభుత్వ బెదిరింపులకు బీఆర్‌ఎస్ కార్యకర్తలు భయపడబోరని తేల్చిచెప్పారు.

ఇది సర్కారు బెదిరింపు చర్య : దాసోజు

గ్రూప్-1 పరీక్షలో అవకతవకలు జరిగాయని ప్రశ్నించిన బీఆర్‌ఎస్ నేత ఏనుగుల రాకేశ్‌రెడ్డికి పరువు నష్టం దావా పేరుతో నోటీసులు జారీ చేయడం.. సర్కారు బెదిరింపు చర్యగా భావించాల్సి వస్తుందని బీఆర్‌ఎస్ నేత దాసోజు శ్రవణ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రూప్-1 జరిగిన అవకతవకలపై ప్రశ్నించిన రాకేశ్‌రెడ్డిపై విచారణ పారదర్శకంగా కొనసాగాలని ఆయన డిమాండ్ చేశారు.

కళ్యాణమస్తు

..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy,
Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను	వరుడు కావలెను
★రెడ్డి: 28Y, 5'8", M.Tech (IIT), Sr. Analog Design Engg., 27L PA గల Well Settled వరునికి తగిన వధువు కావలెను. 9246960888	★రెడ్డి: 28Y, 5'4", B.Tech, Sr. Design Engg., Hyd., 50L PA గల Well Settled వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888
★రెడ్డి: 30Y, 5'10", BE (BITS Pilani), Manager, 30L PA గల వరునికి తగిన వధువు కావలెను. 9030315599	★రెడ్డి: 30Y, 5'7", MS, USA, Data Engg., 200K PA (US Citizen), 30 Cr. Property గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999
★రెడ్డి: 31Y, 5'11", MS, Sr. Software, USA, 200K PA, J-140, 20 Cr. Property గల వరునికి తగిన వధువు కావలెను. 7207930999	★రెడ్డి: 25Y, 5'4", BBA, MBA, Digital Marketing, 20L PA, 50 Cr. Property గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599
★రెడ్డి: 29Y, 5'9", MBBS, PG, Doctor, 25 Cr. Property గల వరునికి తగిన వధువు కావలెను. 9248064777	★రెడ్డి: 26Y, 5'4", MBBS, MS (OBG & Gyn.) Doctor, 40 Cr. Property గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229
★రెడ్డి: 30Y, 5'9", B.Tech, MS, Software, Australia, 120K PA గల Well Settled వరునికి తగిన వధువు కావలెను. 9701960229	★రెడ్డి: 26Y, 5'6", MS Australia, Software, 110K PA గల Well Settled వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777
★రెడ్డి: 29Y, 5'11, B.Tech, MS, Software, USA, 150K PA, H1-B గల Well Settled వరునికి తగిన వధువు కావలెను. 9030315599	★రెడ్డి: 30Y, 5'4", M.Tech (IIT), MS, USA, Software, 150K PA, H1-B గల వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888
★రెడ్డి: 29Y, 6'0, MBBS, MS, Doctor (Ortho), 50 Cr. Property గల Well Settled వరునికి తగిన వధువు కావలెను. 9246960888	★రెడ్డి: 28Y, 5'2', B.Tech (NIT), Ph.D (IIT), Sr. System Engg., 26L PA గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999
★రెడ్డి: 36Y, 5'9", B.Tech, MS, Software, USA, 150K PA, 15 Cr. Property గల వరునికి తగిన వధువు కావలెను. 9248064777	★రెడ్డి: 25Y, 5'6", MBBS, MS (General Surgen) Doctor, 40 Cr. Property గల వధువుకు తగిన MD Doctor వరుడు కావలెను. 9030315599
★రెడ్డి: 30Y, 5'11", B.Tech, MS (USA), Own Business, Hyd, 100 Cr. Property గల వరునికి తగిన వధువు కావలెను. 7207930999	★రెడ్డి: 28Y, 5'3", CA, Charted Accountant, Hyd., 8L PA గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229
★రెడ్డి: 32Y, 5'8", M.Tech (IIT), MS, Ph.D., Sr. Software, 180K PA, 20 Cr. Property గల వరునికి తగిన వధువు కావలెను. 9701960229	★రెడ్డి: 34Y, 5'3", MS, USA Software, 200K PA, J-140 గల Well Settled వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం) ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857

కడియం.. సిగ్గు, శరం ఉంటే రాజీనామా చెయ్!

- ఎమ్మెల్యే పదవి బీఆర్‌ఎస్ కార్యకర్తల కష్టం
- రాజీనామా చేసే వరకు నిలదీస్తనే ఉంటం
- కేసీఆర్ దేవాదుల ప్రాజెక్టుకు 8 వేల కోట్లిచ్చి 5.14 లక్షల ఎకరాలకు సాగునీరందించారు
- హనుమకొండలో జనగామ ఎమ్మెల్యే పల్లా

హనుమకొండ బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, చిత్రంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు

వరంగల్, ఏప్రిల్ 12 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): బీఆర్‌ఎస్ తరఫున గెలిచి కాంగ్రెస్‌లో చేరిన స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి సిగ్గు, శరం ఉంటే వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్యాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ కార్యకర్తల కష్టంతో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేగా కడియం శ్రీహరి గెలిచారని చెప్పారు. బీఆర్‌ఎస్ టికెట్‌తో వచ్చిన కడియం శ్రీహరికి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వెయ్యాలని ఇంట్లో మీటింగ్ పెట్టి చెప్పానని, నియోజకవర్గం మొత్తం మద్దతు ఇచ్చామని చెప్పారు. బీఆర్‌ఎస్ టికెట్, బీఆర్‌ఎస్ శ్రేణుల మద్దతుతో గెలిచిన కడియం శ్రీహరి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేవరకు నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, తాటికొండ రాజయ్య, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌తో కలిసి పల్లా రాజేశ్వర్‌రెడ్డి శనివారం బీఆర్‌ఎస్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం 15 రోజులుగా కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, రాజయ్య, నాపైనా ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారు. కడియం బూతు మాటలను ఖండిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన 15 మందిపై కేసులు పెట్టారు. కడియం బాగోతం బయటపెట్టిన నాపై సంస్కారహీనంగా మాట్లాడుతున్నారు. పార్టీ మారిన వారిలో తాను మొదటి వాడిని కాదని, బీఆర్‌ఎస్ ఫిరాయింపులు చేసిందని అంటున్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో చట్ట ప్రకారం 2/3 వంతు ఎమ్మెల్యేలు పార్టీ శాసనసభాపక్షాన్ని విలీనం చేశారు. చట్ట వ్యతిరేకంగా పార్టీలు మారలేదు. బీఆర్‌ఎస్ తరఫున గెలిచి కాంగ్రెస్‌లో చేరిన విషయం సుప్రీంకోర్టులో ఉన్నదని అంటున్నారు. ఇలాంటి కేసులపై సుప్రీంకోర్టు గతంలో చాలాసార్లు స్పష్టత ఇచ్చింది. అసెంబ్లీ స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం ప్రకటించాలని చెప్పింది. చట్టం తెలిసిన కడియం శ్రీహరి నైతికత ఏమైంది? రాజకీయ జన్మ ఇచ్చిన ఎన్టీఆర్‌ను, పెద్దచేసిన చంద్రబాబును, పునర్జన్మ ఇచ్చిన కేసీఆర్‌కు కడియం పంగనామాలు పెట్టిండు. ఇప్పుడు కొత్త గురువు రేవంత్‌రెడ్డికీ అదే చేస్తున్నాడు. రాజకీయాల్లో ఇష్టం వచ్చినట్టు ఉంటా అంటే కుదరదు. దేవాదుల ప్రాజెక్టు సృష్టికర్తనని కడియం చెప్పుకునేదంతా అబద్ధమే. 2001లో దేవాదుల ప్రాజెక్టుకు భూమిపూజ చేశారు. 2004 వరకు కడియం మంత్రిగా ఉన్నారు. ఈ మధ్య కాలంలో దేవాదుల వద్ద తట్ట మట్టి తియ్యలేదు. 2014 నుంచి 2023లో కేసీఆర్ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టుకు రూ.8 వేల కోట్లిచ్చి, 5.14 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చింది. దేవాదులలోని ఎత్తయిన ప్రాంతాలకు నీళ్లి చ్చేందుకు కేసీఆర్ మరో రూ.104 కోట్లు ఇచ్చారు. దేవన్నపేట పంపుహౌజ్‌లో పెట్టిన మోటర్లను ఆన్ చేయలేని దద్దమ్మ శ్రీహరి. కడియం కొత్తగా తెచ్చినట్టు చెప్పున్న డిగ్రీ కాలేజీ, వందల పడకల దవాఖాన బీఆర్‌ఎస్ హయాంలో ఇచ్చినవే. రూ.800 కోట్లతో ఎనిమిది పైసల పని చెయ్యలేడు. కడియం భూముల గురించి అందరికీ తెలుసు. ఆంధ్రా అల్లుడు, అధికారులు కలిసి భూములను కబ్జా చేస్తున్నారు. రాంపూర్‌లో పెట్రోల్ బంకు, ఆర్‌ఎంసీ ప్లాంటు, రఘునాథపల్లి, జఫర్‌గఢ్‌లో వెంచర్లు, దేవునూర్‌లో 28, ముప్పారంలో 27 ఎకరాలు, అడవి పక్కన భూములు కొన్నదీ తెలుసని అన్నారు.

అధికారం ఉన్న చోటే కడియం: ఎర్రబెల్లి

ఏ పార్టీ అధికారంలో ఉంటే కడియం శ్రీహరి ఆ పార్టీలో ఉంటారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శించారు. రాజకీయంగా పునర్జన్మ ఇచ్చిన కేసీఆర్‌కు కడియం ద్రోహం చేశారని చెప్పారు. కడియం కూతురుకు వరంగల్ లోక్‌సభ టికెట్ ఇచ్చిన తర్వాత పార్టీ మారి నైతికంగా దిగజారాడని విమర్శించారు. బీఆర్‌ఎస్ తరఫున గెలిచిన కడియం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి గెలిస్తేనే ప్రజలు నమ్ముతారని తెలిపారు.

NCHMCT
NATIONAL COUNCIL FOR HOTEL MANAGEMENT AND CATERING TECHNOLOGY
(MINISTRY OF TOURISM, GOVT. OF INDIA)
In collaboration with
JAWAHARLAL NEHRU UNIVERSITY, DELHI

Inviting online applications from Hospitality Graduates/Graduates in any stream from recognized Universities for admission to
2-Years (4 Semesters) M.Sc. Hospitality Administration (2025-27 Batch)
(Degree awarded by Jawaharlal Nehru University, Delhi)

M.Sc. (Hospitality Administration)	M.Sc. (Hospitality Administration)
JEE 2025	Direct Admission (Relaxation from appearing in M.Sc. JEE)
(online entrance test) For Hospitality Graduates/Graduates in any stream from recognized Universities	For candidates having two-years or more work experience in hotels (3 star and above) and graduation in Hotel Management/Hotel Administration Hospitality Management/Hospitality Administration from recognized University
LAST DATE FOR REGISTRATION: 16.05.2025 DATE OF EXAMINATION: 24.05.20255	LAST DATE FOR REGISTRATION: 07.05.2025

- Offered at the following Central Institutes of Hotel Management affiliated with NCHMCT: (1) NCHM-IH, Noida; (2) Bengaluru; (3) Bhopal; (4) Bhubaneswar; (5) Chandigarh; (6) Chennai; (7) Delhi (Pusa); (8) Gandhinagar; (9) Guwahati; (10) Gwalior; (11) Hajipur; (12) Hyderabad; (13) Jaipur; (14) Kolkata; (15) Lucknow; (16) Mumbai; (17) Shimla & (18) Trivandrum.
- Full time, regular, job oriented program that equips candidates with knowledge, analytical ability, managerial capacity building and exposure of Hospitality Industry.
- Excellent placement record.
- There is no age bar for admission.
- IHMs under NCHMCT, Govt. of India ranked as the Best Hospitality and Hotel Management Schools in India and 12th in the world by CEO World, USA in 2004.
- For Information Brochure and Online Application, log in to https://nchm.gov.in/

B.Sc. HHA
Collaborative UG Degree Program offered jointly by NCHMCT & Jawaharlal Nehru University, Delhi
For filling up of residual vacancies in all IHMs, candidates may register at: https://nchm.gov.in/
Eligibility - 12th pass or its equivalent from a recognized Board/Institution with English as one of the subjects.
Contact: NCHMCT, A-34, Sector 62, Noida, e-mail: jeenchm@gmail.com Helpline: 18001803151